తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
26 మార్చి 2025
సంపుటి : 271
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటీ బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జీఎస్టీ ఎత్తివేత
- ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి

**న్యూఢిల్లీ, తరంగాలు**
కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ -మిగతా 2 లో



## క్యాబినెట్ విస్తరణకు

# గ్రీన్ సిగ్నల్



- ఏప్రిల్ 3న ముహూర్తం ఫిక్స్...
- అదే రోజు ప్రమాణ స్వీకారం..
- మొత్తం ఆరు స్థానాలు ఖాళీలు..
- సామాజిక, రాజకీయ సమీకరణాలతో లిస్ట్ ఫైనల్..!
- మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
- మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

**హైదరాబాద్, తరంగాలు**
ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్తులను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు -మిగతా 2 లో



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

- గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం
- విచారణ ఏప్రిల్ 2 కు వాయిదా

**న్యూఢిల్లీ,**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. -మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో మరో మృతదేహం లభ్యం

- మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తింపు


**హబూబ్‌నగర్, తరంగాలు**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో -మిగతా 3 లో



## వెనిజులాపై ట్రంప్ కన్నెర్ర

- ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ కొంటే పాతిక శాతం సుంకం విధిస్తానని బెదిరింపు
- భారత్‌పై ప్రభావం పడుతుందంటున్న నిపుణులు

**వాషింగ్టన్ తరంగాలు**
వెనిజులాపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కన్నెర్ర చేశారు. ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే ఏ దేశం పైన అయినా సరే ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని ప్రకటించారు. అమెరికా శత్రు దేశాలతో పాటు మిత్ర దేశాలపై కూడా ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ముమ్మరం చేసిన విషయం -మిగతా 2 లో



## ముగ్గురు మావోల ఎన్‌కౌంటర్

- మృతుల్లో వరంగల్‌కు చెందిన సుధీర్
- అతడిపై 25 లక్షల రివార్డు

**ఛత్తీస్‌గఢ్**
: భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ-బీజాపూర్ సరిహద్దుల్లో మంగళవారం చోటు చేసుకుంది. దంతేవాడ జిల్లా సరిహద్దు గీదమ్ పోలీస్‌స్టేషన్ -మిగతా 2 లో

## విద్యారంగం పై

# తీవ్ర నిర్లక్ష్యం



- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాప్ ఔట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు

**హైదరాబాద్ తరంగాలు**
టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని -మిగతా 2 లో

## జస్టిస్ వర్మను అభిశంసించాలి

- నోట్ల కట్టల వ్యవహారంపై విచారణ జరపాల్సిందే
- రాజ్యసభలో ప్రతిపక్షాల డిమాండ్
- అఖిలపక్ష భేటీకి చైర్మెన్ పిలుపు



**న్యూఢిల్లీ తరంగాలు**
ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై విచారణకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం -మిగతా 2 లో

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

- కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్



**హైదరాబాద్, తరంగాలు**
ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి -మిగతా 2 లో



## విద్యాశాఖలో సంస్కరణలు తెస్తాం

- పనితీరును మెరుగుపరుస్తాం
- మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్య
- టీచర్లు పనిచేయట్లేదు : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ విమర్శ

**హైదరాబాద్ తరంగాలు**
విద్యాశాఖలో సంస్కరణలు తెస్తామని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు చెప్పారు. ఇందుకోసం శాసనమండలిలో విస్తృతంగా చర్చిస్తామని అన్నారు. విద్య, ఆరోగ్య రంగాలపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టిందని గుర్తు చేశారు. గతంలో విద్యాహక్కు చట్టాన్ని తెచ్చిందే తమ ప్రభుత్వమని వివరించారు. వచ్చే కొన్ని -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

(మొదటి తరువాయి)

పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది

# క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి తరువాయి)

అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు.

## జస్టిస్ వర్మను అభిశంసించాలి

(మొదటి తరువాయి)

తెలిసిందే. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. మంగళవారం రాజ్యసభలో ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు చర్చ లేవనెత్తాయి. నోట్ల కట్టల వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశం సించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బ తిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజరు సింగ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చిం చేందుకు రాజ్య సభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చారు. ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మెన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్టు చెప్పారు. దీనిపై కార్యాచరణకు సంబంధించి ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ఖర్గే సూచించగా, జేపీ నడ్డా అంగీకరించినట్టు తెలిపారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మెన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉంద న్నారు. జస్టిస్ వర్మ వ్యవహారంలో జరుగుతున్న పరిణామాలు, తొలిసారి ఇందుకు సంబంధించిన సమాచారం సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచడం అసాధారణ విషయంగా తాము ముగ్గురం భావించి నట్టు చెప్పారు.

## విద్యాశాఖలో సంస్కరణలు తెస్తాం

(మొదటి తరువాయి)

సంవత్సరాల్లో పాతబస్తీ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. గత పదేండ్లుగా ఓల్డ్‌సిటీ నిర్లక్ష్యానికి గురైందనీ, నిజానికి అది ఓల్డ్‌సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని అభిప్రాయపడ్డారు. తాము ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో విద్యాశాఖపై చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం తగ్గుతున్నదన్నారు. దీనికి టీచర్లే కారణమని వ్యాఖ్యానించారు. వారి పనితీరు బాగాలేదని చెప్పారు. ఓల్డ్‌సిటీలో సెలవులు ఉన్నప్పుడు పిల్లలు చిన్న చిన్న షాపుల్లో పనిచేస్తున్నారంటూ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయా షాపులపై కార్మిక శాఖ దాడులు చేసి కేసులు పెట్టాలని చెప్పారు. పిల్లలను పాఠశాలలకు తప్పకుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉర్దూ భాషను కాపాడాలనీ, సంబంధిత రంగాల్లో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పాఠశాలల్లో ఫర్నీచర్ కొన్నారనీ, బెంచీల కొనుగోళ్లల్లో పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఒక్కో బెంచీకి రూ. 3000 నుంచి రూ. 4000 అవుతుందన్నారు. కానీ రూ. 18 వేలకు ఖరీదు చేయడాన్ని తప్పుబట్టారు. దీనిపై విచారణ చేయాలని కోరారు. పాఠశాలలతోపాటు ఇంటర్మీడియట్‌లోనూ పిల్లలు డ్రాపౌట్ అవుతున్నారని చెప్పారు. 40 శాతం మాత్రమే హాజరు శాతం ఉంటున్నదని గుర్తు చేశారు. గ్రాడ్యుయేషన్‌లో చేరకపోవడంపై అధ్యయనం చేయించాలని కోరారు. హైదరాబాద్‌లో పబ్‌ల సంస్కృతిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.

# వెనిజులాపై ట్రంప్ కన్నెర్ర

(మొదటి తరువాయి)

తెలిసిందే. 'అమెరికా పట్ల వెనిజులా చాలా శతృత్వ ధోరణితో వ్యవహరిస్తోంది. కాబట్టి ఆ దేశం నుండి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేసే ఏ దేశమైనా అమెరికాతో వాణిజ్యం నెరిపితే ఇరవై ఐదు శాతం సుంకం చెల్లించాల్సిందే' అని ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలు భారత్‌పై ప్రభావం చూపుతాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబరులోనూ, 2024 జనవరిలోనూ వెనిజులా నుండి ముడి చమురు కొనుగోలు చేసిన దేశాలలో భారత్‌దే మొదటి స్థానం. ఆ దేశం నుండి భారత్ 22 మిలియన్ బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న మొత్తం ముడి చమురులో ఇది ఒకటిన్నర శాతం. 2023 డిసెంబరులో భారత్ రోజుకు సుమారు 1,91,600 బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. రిలయన్స్ ఇండిస్ట్రీస్ రోజుకు 1,27,000 బ్యారల్స్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 37,000 బ్యారల్స్, హెచ్‌పీసీఎల్-మిట్టల్ ఎనర్జీ 28,000 బ్యారల్స్ దిగుమతి చేసుకున్నాయి. గత సంవత్సరం జనవరిలో భారత్ దిగుమతులు రోజుకు 2,54,000 బ్యారల్స్‌కు పెరిగాయి. వెనిజులా చేసిన మొత్తం ఎగుమతులలో ఇది దాదాపు సగం. ట్రూత్ సోషల్ వేదికలో ట్రంప్ నూతన టారిఫ్‌ను ప్రకటిస్తూ 'అధ్యక్షుడు డొనాల్డ్ జే ట్రంప్ ఈ రోజు ఓ ప్రకటన చేస్తున్నారు. వెనిజులాపై అమెరికా రెండో దఫా టారిఫ్‌ను విధిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చే నెల 2వ తేదీ నుండి సుంకాలు విధిస్తామని పునరుద్ఘాటించారు. ఆ రోజు అమెరికాలో విముక్తి దినోత్సవాన్ని జరుపుకుంటామని ట్రంప్ చెప్పుకొచ్చారు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ లో మరో మృతదేహం లభ్యం

(మొదటి తరువాయి)

మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## ముగ్గురు మావోల ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

పరిధిలో గ్రామాల్లో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అక్కడి నుంచి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని జల్లెడపట్టారు. అనంతరం తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మృతులలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు(డీకేఎస్‌జడ్‌ఎం) సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళితోపాటు ఎస్‌జడ్‌ఎంలు మన్ను బార్సా, పండరూ అతర్ ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. సుధాకర్ తెలంగాణ రాష్ట్రం వరంగల్ ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. ఇతడిపై ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది.

## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

(మొదటి తరువాయి)

చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# అనుమతులు వేర్వేరు... నిర్మాణం మరో తీరు...

**-నిబంధనలను ఉల్లంగిస్తున్న నిర్మాణదారులు.**
**-పట్టించుకోని నిజాంపేట్ మున్సిపల్ అధికారులు.**
**-బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.**
**-ఎన్ఎంసి కమిషనర్ కు రమణి మాల్యాల ఫిర్యాదు.**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని పొందిన అనుమతులకు కడుతున్న అంతస్తులకు పొంతనే లేదని ఆశా ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఆరోపించారు.మంగళవారం బాచుపల్లి సాయినగర్ సర్వే నెంబర్ 186 ప్లాట్ నెంబర్ 345, 344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవనంగా నిర్మించడమే కాకుండా జి ప్లస్ టు అనుమతులతో జి౦5 అంతస్తుల అక్రమ నిర్మాణం, రోడ్డు ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రమణి మాల్యాల కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బాచుపల్లి లోని సాయినగర్ సర్వే నెంబర్ 186, వార్డ్ నెంబర్ 345,344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవన నిర్మాణం చేయడం, జి౦2 అనుమతులతో జి౦5 అంతస్తుల అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300గజాల స్థలంలో ఐదంతస్తుల నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణలతో ప్రభుత్వ ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా వాటిని కొనుగోలు చేసే ప్రజలు మోసపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులకు



విరుద్ధంగా అంతస్తులు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవనాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకొని సరైన అనుమతులు తీసుకునే విధంగా ప్రోత్సహించడం వల్ల మున్సిపాలిటీకి ఆర్థిక వనరులు చేకూరే అవకాశం ఉంటుందని సూచించారు.

# విద్యార్థులకు పునాది నుండే సంస్కృతి నేర్పాలి




**-విద్యార్థులు అంటే బానిసలు కాదు భావితరాలకు బాటలు**




**కేసముద్రం,మార్చి 25, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ ఎండి మొహనుద్దిన్ ఆదేశాల మేరకు యు పి ఎస్ అమీనాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోషక ఆహారం, శుభ్రత పరిశుభ్రత, అవగాహనతోపాటు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్, పెన్ను, పెన్సిల్, రేజర్,రబ్బర్ ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ వో కేసముద్రం మండల ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, కాసు సతీష్ టీం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ కుమ్మరి సంపత్, విలాసారం త్రివిక్రమ్ కోశాధికారి,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కొండపాక దేవి హాజరయ్యారు. బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే చదువుతోపాటు ఆటలు, శిక్షణా, క్రమశిక్షణ అవలంబిస్తూ ఉపాధ్యాయులు నేర్పినటువంటి పాఠాలను శ్రద్ధతో నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్నటువంటి చెడును దూరం చేసే విధంగా, దేశ అభివృద్ధి కోసం తల్లిదండ్రులు పిల్లలపై కన్నటువంటి కలలను నిజం చేసే విధంగా చదువులు సాధించి గొప్ప స్థానంలో నిలబడి చూపించాలని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన తిమ్మంపేట ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ప్రత్యూష వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారికి కేసముద్రం మండల ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ సోమరపు శ్రీరాములు వారికి శాలువాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర,జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు భోజనాలు అందించినారు. ఇట్టి కార్యక్రమంలో అమీనాపురం యుపిఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ వి. గోవర్దన్.రాజేష్,జాయింట్ సెక్రెటరీ దొమ్మటి రవీందర్, మహిళా విభాగం దేవి నుండీ కొడపాక దేవి, మెరి,అమరావతి,సరిత, అంజనీ దేవి,హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం యాకమ్మ,ఆశ మహేశ్వరి,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినిలు పాల్గొన్నారు..

# బెట్టింగులపై ప్రత్యేక దృష్టి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి 25(తరంగాలు) ఖమ్మం :**
ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి పెట్టి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్,నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు,విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.సత్వర పరిష్కారం,సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని,బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.కీలకమైన కేసుల్లో..కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు.ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని,అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా తీవ్రమైన నేరాలు,పోక్సో,ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్,పోస్టుమార్టం రిపోర్ట్స్,నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.అలవాటుగా నేరాలు



చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి. నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్,ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్ఎ ,రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి,సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వేలం పాటలో అంగడిని దక్కించుకున్న మాజీ సర్పంచ్ బట్టు శ్రీను



**కేసముద్రం, మార్చి 25, (తరంగాలు)**
మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ నందు అంగడి( సంత) బహిరంగ వేలం పాట పురపాలక సంఘ కార్యాలయం నందు కమిషనర్ కె.ప్రసన్న రాణి మౌకిక ఆదేశాల మేరకు ఆర్ ఓ, ఎల్. కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం నందు వేలం పాట నిర్వహించడం జరిగింది.ఇట్టి వేలం పాటలో హౌత్సాహికులు పాల్గొనగా వేలం పాటలో అత్యధిక రేటు పాడిన కేసముద్రం మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ రూ.21,15,000/- లకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సింగని ప్రభాకర్, బిల్ కలెక్టర్లు రాము, సంతోష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువారం నాడు చెల్పూరు గ్రామ అంగడివేలం నిర్వహణ

**గణపురం, మార్చి 25(తరంగాలు)**
మండలంలోని చెల్పూరు గ్రామపంచాయతీ అంగడివేలాన్ని గురువారం రోజున నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి బుధవారం నిర్వహించే అంగడిని 2025 26 సంవత్సరానికి వేలం నిర్వహిస్తున్నట్లు ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనడానికి 1,80,000 రూపాయలను మొదట డిపాజిట్ గా గ్రామ పంచాయతీకి చెల్లించి రసీదు తీసుకోవాలని తెలిపారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే వివేక్ లను కలిసిన నర్సింహా ముదిరాజ్






**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ జగద్గిరిగుట్ట డివిజన్ సీనియర్ నాయకులు దొంతి నర్సింహా ముదిరాజ్ తన జన్మదినం సందర్బంగా అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ మంత్రి కేటీఆర్ ను, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, శాసనసభ విప్ కేపీ. వివేకానంద్ లను కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్బంగా వారు నర్సింహా ముదిరాజ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమైన రామన్నపేట వాసి

**నియామక పత్రం అందచేసిన రెడ్డి జాగృతి అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామ పరిధిలోని రెంటకోలు మధిర వాస్తవ్యుడైన దేవరపల్లి సురేష్ రెడ్డిని రెడ్డి జాగృతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ రెడ్డి జాగృతి అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి మరియు జనరల్ సెక్రటరీ కోట్టం మధుసుదన్ రెడ్డి లు నియామక పత్రాన్ని అందజేసారు.నియామాక పత్రం అందుకున్న సందర్భంగా దేవరపల్లి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నాపైన నమ్మకంతో రెడ్డి జాగృతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు అధ్యక్షుడికి, జనరల్ సెక్రటరీకి మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు. రెడ్డి బిడ్డల సమస్యలు పరిష్కరం అయ్యేలా తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## మాజీ సర్పంచ్ జంపాల దశరథను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మంగళవారం రోజున యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ జంపాల దశరథని పరామర్శించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు అదనపు గోడౌను మంజూరు మరియు ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మన రాష్ట్ర వ్యవసాయ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగాలు కలిపించాలి

### భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బీబీనగర్ లోని ఎయిమ్స్ అభివృద్ధి గురించి మరియు స్థానికులకే ఉద్యోగాలకు అవకాశం కలిపించాలని బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాని మర్యాదపూర్వకంగా కలిసి వారిని కోరడం జరిగిందని తెలిపారు .

## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఎన్నిక



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున భువనగిరి ఎస్ వి హోటల్ నందు జరిగిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రతికంఠం పూర్ణచందర్ రాజును ఎన్నుకున్నారని రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్ సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా వారి కుమారులతో తల్లిదండ్రులకు పోషణ ఇబ్బంది అవుతుందని వాటి పరిష్కారానికి మా సంఘం కృషి చేస్తుందని చట్టానికి లోబడి అధికారులకు విన్నవించి పరిష్కారం వైపు అడుగులు వేస్తామని తెల్పారు. సీనియర్ సిటిజన్స్ ను సమాజం గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-60 డివిజన్ లలో పన్నుల రీ-అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు**

**-ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి**

**-ఖమ్మం నగరం కార్పోరేషన్ బడ్జెట్ ఆమోదం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 25(తరంగాలు) ఖమ్మం :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ,ఖర్చు వివరాలు,2024-2025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు,సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు,పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ లో అంచనా వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ,విద్యుత్ చార్జీలు,రుణాల చెల్లింపు, 10% గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు,సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు,ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను,ఇతర పన్నులు రీ- అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు. ఎల్.ఆర్.ఎస్.ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని,వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. టౌన్ ప్లానింగ్,అద్దెల ద్వారా వచ్చే ఆదాయం,పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం,గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్,ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. భూగర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ,ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఖమ్మం పట్టణ రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. వీధి దీపాలకు అంచనా మించి ఖర్చు కావడం జరిగిందని,దీనికి గల కారణాలు రివ్యూ చేసుకోవాలని అన్నారు. నగరంలో విపరీతమైన దోమలు ఉన్నాయని,దోమల నియంత్రణకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా అందించాలని అన్నారు. విలీన పంచాయతీలపైనే దృష్టి పునుకొల్లు నీరజ,మేయర్, ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ...మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలీన పంచాయతీల అభివృద్ధిపైనే దృష్టిసారించాలని సూచించారని, మంత్రి ఆదేశాలతో. విలీన పంచాయతీలకే వార్డు బడ్జెట్ అధికంగా కేటాయించామని, ఆ నిధులను ఖర్చు చేస్తామని అన్నారు. రోడ్లపై రోడ్లు నిర్మించమని,డ్రైయినేజ్‌లపై డ్రైయినేజ్‌లు కట్టమని,రోడ్లు లేని చోట రోడ్లు వేస్తామని, డ్రైయినేజ్‌లు లేని చోట డ్రైయినేజ్‌లు నిర్మిస్తామని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెల మొదటి వారంలో మరోసారి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఆ సమావేశంలో అందరి కార్పొరేటర్ల నుండి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ...కార్పోరేషన్ ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ముందుగా 43వ వార్డులో పన్నుల రీ-అసెస్మెంట్ చేయడం ద్వారా 60 లక్షల వరకు ఆదాయం పెరిగిందని,రాబోయే ఆర్థిక సంవత్సరంలో 60 వార్డులలో రీ- అసెస్మెంట్ సర్వే నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. నగరంలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండేలా,రిజిస్ట్రేషన్ చేసుకునేలా సర్వే చేపడతామని అన్నారు. నగరంలో వాణిజ్య సంస్థలు కేవలం 7 వేలు మాత్రమే రిజిస్టర్ అయ్యాయని, క్షేత్రస్థాయిలో ఈ సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో మరోసారి సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలో 60 డివిజన్లను 5 జోన్ లుగా (నార్త్,సౌత్,ఈస్ట్,వెస్ట్, సెంట్రల్) విభజించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధుల ముందు ఈ ప్రణాళిక ఉంచుతామని అన్నారు. ప్రతి జోన్ లో రెవెన్యూ అధికారి,పారిశుధ్య ఇన్స్పెక్టర్,డేటా ఎంట్రీ ఆపరేటర్,ఏఈ టౌన్ ప్లానింగ్ ఉండేలా చూస్తామని, చిన్న చిన్న సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కరించేలా చూస్తామని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 131 వాహనాలలో జిపిఎస్ ట్రాకర్,పారిశుధ్య ఇన్స్పెక్టర్లకు జిపిఎస్ వాకి టాకీలు ఏర్పాటు చేశామని,వీటి ద్వారా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడిందని అన్నారు. భవిష్యత్తులో జవాన్లకు సైతం వాకి టాకీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి డివిజన్ కు 2 అదనపు పారిశుధ్య కార్మికులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు టర్మ్ భీమా అందించామని,రాబోయే సంవత్సరం హెల్త్ బీమా అందిరించేందుకు కృషి చేస్తామని అన్నారు. 19 నూతన ట్రాక్టర్లు, 30 ఆటోలు,2 గడ్డి కోత యంత్రాలు ,2 డీ సిల్టింగ్ యంత్రాలు,2 వాక్యూం యంత్రాలు కొనుగోలుకు టెండర్లు పిలిచామని అన్నారు. వారం రోజులలో రోడ్డు స్వీపింగ్ యంత్రం డెలివరీ అవుతుందని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో అవసరమైన నూతన రోడ్లు డ్రైయిన్ల,నీటి సరఫరా లైను,వీద్యుత్ లైన్ నిర్మాణం కోసం సమగ్ర సర్వే చేపడతామని అన్నారు. అక్రమాల నిర్మూలన కోసం డిసిఎం,డిఆర్ఎఫ్ లతో కలిసి ఒక ప్రత్యేక బృందం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. నగర పాలక కార్పోరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ...నగరంలో గ్రౌండ్ ఫ్లోర్ కు అనుమతి తీసుకొని అక్రమంగా మూడు నాలుగు ఫ్లోర్లు నిర్మిస్తున్నారని వీటికి కూడా ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. అద్దెల క్రింద మనకు వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని,దీనిని పెంచుకోవాలని అన్నారు. కమ్యూనిటీ హాల్స్ ను మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఖమ్మం నగరం మాస్టర్ ప్లాన్ కావాలని తెలిపారు. మాస్టర్ ప్లాన్ లేని కారణంగా 10 వేల ఇండ్ల వరకు అనుమతులు లేకుండా ఇంటి పన్ను వసూలు చేయలేక పోతున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కు తహసిల్దార్,సర్వేయర్ ఫుల్ టైం అందుబాటులో ఉండాలని అన్నారు. నీటి బిల్లు ప్రతి ఒక్కరు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా కలిసి సత్కారం చేయడం జరిగింది. అసెంబ్లీలో రేషన్ డీలర్ల గురించి మాట్లాడిన వారికి యాదాద్రి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలగల రాజన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మన్య యాదగిరి ,భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు, మోత్కూర్ మండల అధ్యక్షులు, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షుడు, రామన్నపేట మండల అధ్యక్షులు, గుండాల మండల అధ్యక్షు, ఆలేరు మండల అధ్యక్షులు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు వివిధ మండలాల నుండి రేషన్ డీలర్లు కూడా పాల్గొనడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రేషన్ డీలర్ల సంఘం నుంచి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 25(తరంగాలు) ఖమ్మం :**
ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ అన్నారు.
పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలోపోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్,నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.సత్వర పరిష్కారం,సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు నిభందనలకు విరుద్ధంగా నిర్వహించే అక్రమ రవాణాలను పూర్తిగా కట్టడి చేయాలని అన్నారు .ప్రభుత్వ అభివృద్ధి పధకాలలో భాగంగా నిర్వహించే రోడ్డు విస్తరణ పనులు తదితర కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు,శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులతో సమన్వయ సహకారం అందించాలని అన్నారు.బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని,బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు.సమాజంలో నేరం



చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.కీలకమైన కేసుల్లో..కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు.ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్,పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి.నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి,రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు,రవి,సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కార్మికులకు బీమా వర్తింపజేయాలి

**-ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**

**ఇసముద్రం మార్చి 25 (తరంగాలు)**
కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు ఏఐసిటియు ఆధ్వర్యంలో వినతి పత్రంఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యాపారస్తులు రైతుల సరుకులను వే బ్రిడ్జ్ ద్వారా కొనుగోలు చేయడం మూలంగా బండి హమాలీలు నష్టపోతున్నారని అన్నారు.కాబట్టి వారు మిల్లులకు,కంపెనీలకు బస్తాల తోలకం చేస్తున్న సరుకు లలో సగం రూపాయలు బస్తా ఒక్కంటికి 6-38పైసల చొప్పున మార్కెట్ పాలకమండలి,అధికారులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆ విధంగా అమలు చేయించనిచో వ్యవసాయ మార్కెట్ లోనే కొనుగోలు



జరపాలని ఆయన అన్నారు.అదేవిధంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రధానమంత్రి ఎక్స్ లెన్స్ అవార్డు పొందిన మార్కెటు కాబట్టి వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మార్కెట్ ఆదాయం నుండి కట్టాలని ఆ విధంగా అమలయ్యే విధంగా పాలకమండలి చేయాలని ఆయన అన్నారు.లేనియెడల వీటి సాధన కొరకు దశలవారి పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సామ వెంకన్న,ఆంగోత్ బిల్యా, సామ ప్రభాకర్ రెడ్డి,బానోత్ కిషన్ ,సామ శ్రీనివాస్ రెడ్డి,ఆంగోత్ లక్ష్మణ్, సింగిరెడ్డి కర్ణాకర్, సీతారాములు, ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,బండి హమాలీలకు మద్దతుగా హమాలి పెద్దమనుషులు వేల్పుల వెంకన్న,పయ్యావుల వెంకన్న, బానోతు ఈసు, పుల్లన్న, నామాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి

**-సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్**
**-మండల కమిటీ సభ్యులు పిట్ట శంకరయ్య**

**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
మార్చి 27వ తేదీ రోజు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్,మండల కమిటీ సభ్యులు పిట్ట శంకరయ్య కోరారు.ఆలేరు మండలంలోని గుండ్లగూడెం పటేల్ గూడెం శ్రీనివాసపురం శివలాల్ తాండ గ్రామాలలో అండర్ బ్రిడ్జి కావాలని,పాత హైవే రోడ్డును,రోడ్డు పనులు చేయాలని, అంతర రోడ్డు నిర్మించాలని,అదే విధంగా దేవాదుల ప్రాజెక్టు కాలువను నీళ్లు ఇవ్వాలని సంతకాల సేకరణ చేసుకుంటూ ఉపాధి కూలీల దగ్గర కరపత్రాలు పంచుకుంటూ సమస్యలకు అయినా పత్రాలు కూడా



కూలీలకు అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి గతలో ఒకప్పుడు హైవే రోడ్డుగా ఉండే రోడ్డుకు ఎలాంటి మరమ్మతులు ఇంతవరకు చేయడం లేదని, దీనివల్ల చాలా మంది పడి గాయాల పాలు అయ్యారని, కొంతమంది చనిపోవడం కూడా జరిగింది.గతం నుండి ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు ఎంపీలు గాని ఎమ్మెల్యేలు గాని గ్రామాలపై దృష్టి పెట్టకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదని, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే, ఎంపీలు పట్టించుకోని వెంటనే ఈ మూడు నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా దేవాదుల ప్రాజెక్టును ఈ మూడు గ్రామాలకు వర్తించే కాలువ ఏర్పడ్డది గాని ఇంతవరకు నీళ్లు ఇవ్వడం లేదని,వెంటనే నీళ్లు ఇవ్వాలని,అలాగే రైల్వే గేటు ఏదైనా ఆపద వస్తే చనిపోవడం తప్ప ఇంకో మార్గం లేదు. ఎందుకంటే గేట్ వేస్తే ఒక గంట అరగంట అయ్యే పరిస్థితి ఉన్నది. ఏదైనా చావు బతుకులో ఉన్నవాడు అక్కడే చనిపోయే పరిస్థితి కూడా ఉన్నది.కాబట్టి దీన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకొని దీన్ని వెంటనే అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూల సదానందం, గ్రామ శాఖ కార్యదర్శి చిత్తులు, కేంద్రం పార్వతమ్మ ,ఈరగాని పుష్పమ్మ, చెక్కిల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ కేంద్రంలో విపరీతమైన శబ్ద కాలుష్యం

**-ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఉపయోగంలోకి తీసుకురావడం**
**-ఎల్లమ్మ గుడి నుండి వెన్నెల కాలేజీ వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలి**
**-సిపిఐ**

**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
నూతనంగా మన జిల్లాకు బదిలీపై వచ్చిన డీసీపీ ఆకాంక్ష యాదవును మంగళవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం మరియు భువనగిరి పట్టణంలోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు కానీ అవి పనిచేయడం లేదు వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని మరియు భువనగిరి పట్టణము నందు శబ్ద కాలుష్యం విపరీతంగా



పెరిగిపోయింది. మోటార్ వాహనాల కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్లు తొలగించి పెద్దగా సౌండ్ వచ్చే వాటిని బిగించి పెద్ద పెద్ద శబ్ద కాలుష్యం సృష్టిస్తూ పెద్దపెద్ద శబ్దాలు వచ్చేలా చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని కొంతమందికి వినికిడి సమస్యలు ఏర్పడుచున్నవని ఈ సమస్యను నియంత్రించి యువతను క్రమశిక్షణలో ఉండేలా చేసి ప్రజలను కాపాడాలని కోరినారు.ఎల్లమ్మ గుడి నుండి వెన్నెల కాలేజీ వరకు బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రజలు ప్రమాద బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, కార్యవర్గ సభ్యులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో అభివృద్ధి పథంలో ఆలేరు నియోజకవర్గం

**నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ఎంతో కృషిచేస్తున్న ప్రజా సేవకులు బీర్ల ఐలన్న**



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషితో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కొనియాడారు. ఈసందర్భంగా మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని అదేవిధంగా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గత 10 సంవత్సరాల కాలంలో కానీ పనులను సైతం 15 నెలల్లోనే 25 లక్షల రూపాయలను మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఇంకా మిగిలిపోయిన మిగతా పనులను రాబోయే 4 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరుప్పల బాలయ్య, ధ్యానబోయిన బొందయ్య,నాయకులు,ధ్యాన బోయిన మల్లేశం, ధ్యానబోయిన కరుణాకర్,ధ్యానబోయిన పోచయ్య, జిట్ట కిషన్ యాదవ్, గొప్ప కొండల్ రెడ్డి, ధ్యానబోయిన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


# ఆత్మకూరు(ఎం)లో వివోఏ ల ముందస్తు అరెస్ట్



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజునగ్రామ సంఘం సహాయకుల (వివోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలి వెళ్లకుండా వివోఏలను ఆత్మకూరు(ఎం)మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తుగా అరెస్ట్ చేయడం చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో వివోఏల సంఘం నాయకులు వేముల నర్సింహ్మా, మొలుగురి శిరీష,తవిటి స్వప్న, పాశం శ్యామలలు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

**ప్రజాప్రతినిధులు లేక గ్రామాల్లో సమస్యలు పెరిగి పోతున్నాయి**
**బిఆర్ఎస్ జిల్లా నాయకులు యశిల్ గౌడ్ డిమాండ్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్ మంగళవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో సమస్యలు పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని, తులం బంగారం ఇస్తామని అమలు చేయలేదన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

**రూరల్ సీఐ సర్వయ్య**




**కేసముద్రం,మార్చి 25, (తరంగాలు)** వేసవికాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమతంగా ఉండాలని రూరల్ సీఐ సర్వయ్య, అన్నారు. వేసవి సెలవులలో పిల్లలు ఈతలకు వెళ్లి ప్రమాదాలు బారిన పడకుండా చూసుకోగలరు, అలాగే ఎవరైనా చెరువులలో కరెంటు పెట్టి చేపలు పట్టినట్లయితే అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులకు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి వెల్లవద్దని, మిత్రులతో కలిసి ఆడుకుంటూ అటు చెరువు వద్దకు, కుంటల వద్దకు పోయి ఈత రాకుండానే ఉత్సాహంతో వాటిలో దిగి ప్రమాదాల్లో పడకుండా చూసుకోవాలి. చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో, మడుగులలో పిల్లలను ఈతకు ప్రోత్సహించవద్దు. పెద్దలు ఎవరైనా వెంట లేకుండా ఈతకు పంపరాదు. బైకులు, కార్ల తాళాలు వారికి కనపడే విధంగా పెట్టవద్దు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లను వాడకుండా చూడాలి. వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. ఫేస్ బుక్ వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు, ఫొటోలు పోస్ట్ చేయవద్దని చెప్పాలి. అన్నారు..

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



**పరకాల మార్చి 25 తరంగాలు**
పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి పరకాలకువెళ్లు దారిలో మిర్చీ ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఈ నెల 31 వ తేదీన ఆర్థిక సంవత్సరం ముగిస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని సూచించారు.ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద 12000 వస్తాయని కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని అన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్, కారోబార్, శ్రీనివాస్ ఉన్నారు.

## రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.....**
**డాక్టర్ భూక్య మురళి నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న అయన మున్సిపల్, పోలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్ధనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్ధనల సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది తగిన సౌకర్యాలు మరియుత్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

# వ్యాపారం చేయాలంటే

**-జీఎస్టీ ట్యాక్స్ కాదు బీర్ల అయిలయ్య ట్యాక్స్ కటాల్సిందేనా !**
**-అధికారంలోకి వచ్చి భూదందాలతో పాటు ట్యాక్స్ వసూళ్ల పర్వం**
**---ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అనచరుల నయాదందా**
**పెట్రోల్ బంకు నిర్వహకుడిని రూ.5 లక్షల అడిగిన సంఘటనతో దందా వ్యవహారం బట్టబయలు**
**ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై విరుచుకుపడ్డ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య**



**లేరు ఆర్సీ, మార్చి25(తరంగాలు):** ఏదైనా వ్యాపారం చేయాలంటే కేంద్రానికి కట్టే జీఎస్టీ ట్యాక్స్ తో పాటు ఆలేరు నియోజకవర్గంలో బీర్ల అయిలయ్య (బీఐ) ట్యాక్సు చెల్లించాల్సిదేనా ! అని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధికార కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 15 నెలల కాలంలో ఒకవైపు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూదందాలకు తెరతీస్తే ఆయన అనుచరులు, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు ముక్యర్ల మల్లేశ్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్లు ట్యాక్స్ వసూళ్లు చేస్తూ నయా దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్కు చెందిన ఓ వ్యాపారి పట్టణంలో పెట్రోల్ బంకుని ఏర్పాటు చేస్తే ముక్యర్ల మల్లేశ్యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్లు రూ. 5 లక్షల ట్యాక్స్ కట్టాల్సిందేనని డిమాండ్ చేసిన ఫోన్ రికార్డు బయటపడిందన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా వసూళ్లకు పాల్పడుతూ వ్యాపారాలు నడుపుకునే వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజాపాలనా మార్పు అంటే ఇదేనా వ్యాపారస్తులు, సామాన్య రైతులపై పడి దోచుకుతినడమేనా అని ప్రశ్నించారు. వ్యాపారస్తులు మున్సిపల్, పోలీసు, అగ్నిమాపకం ఆర్ అండ్ బీతో పాటు వివిధ శాఖలతో అనుమతులు తీసుకుని వ్యాపారం చేసేందుకు ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఇవేమి పట్టన్నట్టుగా మాకేంటి అంటూ వారిపై పడి వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన హెూటళ్ల యజమానులను సైతం తమకు ట్యాక్స్ చెల్లించాల్సిందేనని, లేకపోతే మీ హెూటళ్లను ఏలా నడుపుతారో చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. గత 15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దందాకు భయపడి డబ్బులిచ్చిన వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. బీర్ల అయిలయ్య ట్యాక్స్ బాధితుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. యాదగిరిగుట్ట, జంగంపల్లి, ఆలేరు మండలంలోని కొలనుపాక, రాజాపేట మండలంలోని రఘునాథపురంలో సామాన్య రైతుల భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూ సమస్యలుంటే తమవద్దకు రావాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బాహటంగానే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పలు వివాదాల్లో ఎమ్మెల్యే తలదూర్చి సెటిల్మెంట్లకు పాల్పడుతుంటే మరోవైపు ఆయన అనుచరులు గుట్టలో కొబ్బరికాయ దుకాణాల నుంచి హెూటళ్లు, పెట్రోల్ బంకులపై పడి దోచుకు తింటున్నారని అన్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్లను కబ్జా చేసి ఒక్కొక్కరి వద్ద రూ. 50 నుంచి లక్ష వరకు వసూళ్లు చేసి అక్రమంగా షెడ్లను ఏర్పాటు చేశారన్నారు. పోలీస్ స్టేషన్లను పూర్తిగా సెటిల్మెంట్లకు అడ్డగా మార్చారన్నారు. పోలీసులకు మాముళ్లు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులే తలదూర్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భార్యభర్తల పంచాయతీలలో తల దూర్చి రూ.1.50 లక్షలు వసూళ్లు చేసి ఘటనలు సాక్ష్యాదారులతో బయటపెడతామన్నారు. వర్షాలులేక, సాగునీళ్లందక, నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకుండా పంటలెండి రైతులు ఏడుస్తుంటే కనీసం ఆటువైపు చూడని ఆలేరు ఎమ్మెల్యే పైసా వసూళ్లకు పాల్పడుతూ వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని ఉన్నారు. గుట్టలో వ్యాపారాలు పెరిగి ఇక్కడి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న కనీస ఆలోచన లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. గుట్టలో వ్యాపారం చేయాలంటే భయపడుతున్నారని అన్నారు. సామాన్య ప్రజల నుంచి రూ.5 కోట్లు వసూళ్లు చేసి ఉడాయించిన రాజాస్థాన్ కి చెందిన మార్వాడి వ్యాపారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నారని. ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. మార్వాడి వద్ద నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు వసూళ్లు చేశారని అనుమానాలు తావిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల ఏర్పాటులో మార్వాడి వ్యాపారస్తుడు డబ్బులిచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాకు మంచి జరుగుతుందని ప్రజలు నమ్మి ఓట్లేస్తే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఆయన అనుచరులు మాత్రం గ్రామాలపై పడి దొపిడీకి పాల్పడటం ప్రజలు గమనిస్తున్నారని ఆన్నారు. త్వరలో ప్రజాక్షేత్రంలో బీర్ల అయిలయ్య, ఆయన ఆనచరులు తీరుపై ఎండగడతామన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాలను ఊరురా తిరిగి ప్రచారం చేసి దోషిగా నిలబెట్టేవరకు ఊరుకోమన్నారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శివేముల బిక్షం**



**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.మంగళవారం రోజున ఆత్మకూరు (ఎం)మండలం పరిధిలో ఉన్న పల్లెర్ల గ్రామంలో పోరు బాట కార్యక్రమంలో ఐకెపి సెంటర్ లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ వరి ధాన్యాన్ని కళ్ళములో నేర్పి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ,రైతులు పండించిన పంటలు,మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని నష్ట పోతున్నారని అన్నారు .రైతుల సంక్షేమం కోసం కాంగ్రెసు ప్రభుత్వం పనిచేస్తుందని రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి రైతుబంధు ఇస్తానని చెప్పి ఇవ్వకపోగా పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో ఎందుకు ఆలస్యం అని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని , ఐకెపి సెంటర్ ను,అలాగే సహకార బ్యాంక్ ద్వారా కొనుగోలు చేయాలని , అలగానే పంట ఎండిపోయిన రైతులకు తగిన నష్ట పరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎండిన పంటచేనులకు ఎకరాకు 30,000రూ" ఇవ్వాలి,రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తింపజేయాలి లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వంటి పెంటి గోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి గునె బోయిన స్వామి, రైతు సంఘం నాయకులు నాయిని రాంరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, సంగాపాక స్వామి, నాయిని యాదిరెడ్డి, నవ్య శ్రీ, సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేయాలి.

**-సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్.**



**మహేశ్వరం, మార్చి 25 తరంగాలు:** రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీని అందజేసి రైతులకు న్యాయం చేయాలని మహేశ్వరం సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్ అన్నారు. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఆరు కోట్ల వరకు ఇప్పటివరకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. గతంతో పోల్చుకుంటే బ్యాంకు ఇప్పుడు లాభాల బాటలో పయనిస్తున్నట్లు ఆయన వివరించారు. గత కాల పరిమితిలో నాలుగు కోట్ల మేరకు అప్పులో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పాలకమండలి ఏర్పడ్డ తర్వాత రెండు కోట్ల కు పైగా బాకీ తీర్చడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో 801 మంది రైతులు రుణాలు పొందినవారు ఉన్నారని అన్నారు. 523 మందికి మాత్రమే రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని అన్నారు. మిగతా రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సహకార సంఘం కాలపరిమితి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాకేష్ రెడ్డి, శ్రీధర్, పోల్కం బాలయ్య, కడమోని ప్రభాకర్, నరసింహ, జయమ్మ, నరసమ్మ సీఈఓ షఫీ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# జనంపల్లిలోని గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన పారా లీగల్ వాలంటీర్స్




**ఆలేరు ఆర్సీ, మార్చి 25(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలను (తేదీ: 25-03-2025) మంగళవారం నాడు భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సంబంధించిన పారా లీగల్ వాలంటీర్స్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశాల అనుసారం ఏర్పాటు చేసిన "లీగల్ ఎయిడ్ క్లినిక్"ను అమలు చేస్తూ మంగళవారం రోజు పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు, ఇబ్బందులు పాఠశాల పరిస్థితిపై



చర్చించడం జరిగింది. అదేవిదంగా న్యాయ సేవ అధికార సంస్థ చేసే సర్వీసులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ పాఠశాలలో మొత్తం 585 మంది విద్యార్థులు ఉండగా, ఇంటర్ విద్యార్థులకి పరీక్షలు పూర్తి కావడంతో 134 మంది విద్యార్థులు వారి స్వంత గ్రామాలకు వెళ్ళారు. పాఠశాల విద్యార్థులు 420 మంది హాజరు ఉన్నారు. అదేవిధంగా నెలవారీ బోజన మెను, మంగళవారం రోజు మెను, వారికి మధ్యాహ్నం బోజన నాణ్యత, వారికి కల్పిస్తున్న సౌకర్యాల విషయం విద్యార్థులను అడిగి తెలుసుకుని, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పాఠశాలలో తరగతి గదులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో ఇబ్బందీ అవుతున్నట్లు విద్యార్దులు తెలుపడంతో తరగతి గదులు పరిశీలించి, వారి దృష్టికి తీసుకెళ్లి వెలంటేనే శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు.

# బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణమే ఐఎఫ్టియు లక్ష్యం

**-తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్**




తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్



హమాలి రాష్ట్ర నాయకులుగా బట్టు మేకల రాజు

**కేసముద్రం, మార్చి 25, (తరంగాలు)**
హైదరాబాద్ లోని విద్యానగర్ మార్క్స్ భవన్ లో తెలంగాణ ప్రగతిశీల మిల్ అండ్ హమాలీ ఫెడరేషన్ ఐఎఫ్టియు,తెలంగాణ హమాలీ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రెండు సంఘాలు విలీన సభ నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా హాజరైనటువంటి ప్రతినిధుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్యవర్గాన్ని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సభలో కేసముద్రం నుండి తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగినటువంటి హమాలీ సభలలో రాష్ట్ర నాయకులుగా బట్ట మేకల రాజు ఎన్నికయ్యారు.కార్మికుల హక్కుల సాధన కోసం అసంఘటితరంగా కార్మికుల సమగ్ర చట్టం కై అమాలి కార్మికుల సంక్షేమ బోర్డు కై సమరశీల పోరాటాలు బలమైన విప్లవ కార్మికు ఉద్యమ నిర్మాణ విస్తరణకై కృషి చేయడమే కాకుండా ఐఎఫ్టియు సంఘాన్ని బలమైన సంఘంగా రాష్ట్రవ్యాప్తంగా నిలబెట్టే దిశగా ఉద్యమిస్తామని అన్నారు.ఈ రాష్ట్ర కార్యవర్గంలోకి మహబూబాబాద్ జిల్లా లోని మహబూబాబాద్ పట్టణానికి చెందిన పర్వత కోటేష్,బయ్యారం మండలం నుండి భూక్య రాము,అనంతరం ఎఫ్ సి ఐ గోడౌన్ నుండి ఐలబోయిన దశరథులకు ఈ నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది..

# పాలేరు నియోజకవర్గంలో చెక్ డ్యామ్ లు మంజూరు..


Total 3244.60
2. The Chief Engineer (MI), Hyderabad shall take necessary action accordingly.
RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNEMNT
To
The Chief Engineer (MI),
O/o. the Engineer-in-Chief (General), TG, Hyderabad
SF
// FORWARDED :: BY ORDER //
SECTION OFFICER




**-నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి**
**-రూ.32.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం..**
**-హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**పాలేరు ఆర్సీ 25మార్చి(తరంగాలు ).**
పాలేరు నియోజకవర్గంలో రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్తను ప్రకటించింది. రైతులు సాగు చేసే పంటలకు సాగునీటిని అందించేందుకు, భూగర్భజలాలను పెంపొందించేందుకు పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ అనుమతులను మంజూరు చేశారు. నియోజకవర్గంలో ఆరు చెక్ డ్యామ్ ల నిర్మాణానికి రూ.3244.66 లక్షలను ప్రభుత్వం నిధులను విడుదల చేయగా, టెండర్లకు ఆహ్వానించింది. ఎండాకాలంలోనే చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే వచ్చే వర్షాకాలానికి చెక్ డ్యామ్ లలో నీళ్ళు నిల్వ ఉంచోచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది.. పాలేరు నియోజకవర్గంలో సాగునీటి అవసరాల నిమిత్తం చెక్ డ్యామ్ ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో టెండర్లు పిలవడానికి అవసరమైన అనుమతులతో జీవోను విడుదల చేసింది.

**నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లు..**
పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం రెండు, కూసుమంచి మండలంలో ఒక్కటి, నేలకొండపల్లిలో మూడు చెక్ డ్యామ్ లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఖమ్మం రూరల్ మండలంలో జాన్ బాద్ తండా రూ. 638.00లక్షలు, ఊటావాగుతండాలో రూ. 675.00 లక్షలు, కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో పాలేరు వేటి పై రూ. 579.00లక్షలు, నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో పాలేరు వేటి పై 665.00 పైనంపల్లిలో పాలేరు వేటి పై రూ. 433.00లక్షలు, సదశివాపాలెం గ్రామంలో వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 254.60 లక్షలు మొత్తం రూ.3,244.60లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు పాలేరు నియోజకవర్గం లోని మూడు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు. చేయడంతో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.


# రంజాన్ కానుక అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



**నడికూడ మార్చి 25 తరంగాలు**
నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహాల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాల లో గంగమ్మ తల్లికి పూజలు

**గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రతి ఏటా బంగారు మైసమ్మ ఉత్సవాలు..**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
మహబూబాబాద్ మండలం లోని రెడ్యాల గ్రామంలో బంగారు మైసమ్మ ఆలయం వద్ద గంగ పూజలు నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి -బిందు దంపతులు అద్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించగా గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు,పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్యాల గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రతి ఏటా బంగారు మైసమ్మ కల్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు రమేష్,వెంకటేష్, నరేష్, కిషన్, బాలు,సాయి కృష్ణ, భాస్కర్ ,విజయమ్మ తో పాటు గ్రామ పెద్దలు నూకల వెంకటయ్య,కడిగే ముసలయ్య,కుడుముల సురేందర్ రెడ్డి,బొంగు మల్లయ్య,సత్తి రెడ్డి,దేశిట్టి మల్లయ్య,రాజవర్ధన్ రెడ్డి,అన్నెబొయిన సూరయ్య,మద్ది ప్రశాంత్ గోగుల మల్లేష్ పాల్గొన్నారు.

# రంగశాయిపేటలోని సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్ ను ఆకస్మికంగా పరిశీలించిన

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ ప్రతినిధి,25మార్చి, తరంగాలు:**
వరంగల్ నగరంలోని రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహజరైన సూపర్వైజర్ నాగమణి, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణిలో ఆదేశించారు.కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్,యూపీహెచ్ సి. మెడికల్ ఆఫీసర్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకున్న ఎమ్మెల్సీ..





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
ఎడ్యుకేషన్ టూర్ లో బాగంగా ఆఫ్రికా పర్యటనకు వెళ్లి, మూడు దేశాలలో పర్యటించి.., మహబూబాబాద్ లోని వారి నివాసానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువతో సత్కరించిన మైనారిటీ నాయకులు.మహబూబాబాద్ జిల్లా మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులుషేక్ మహబూబ్ పాషా, ఎండి అమీర్ ఖాన్,ఎండి ఫజల్,ఈ కార్యక్రమంలో మహ బాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ మర్నేని రఘు,మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆఫ్రికా పర్యటన అనుభవాలను, విశేషాలను, ఆయా..దేశాలలో ప్రజల స్థితిగతులు, జీవనవిధానం, పాలనసరళి వంటి అనేక అంశాలను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు తో చర్చించుకున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
ప్రతి సంవత్సరం ముస్లిం సోదరుల తో కలిసి ఇఫ్తార్ లో పాల్గొనడం మతసామారస్యం పాటించడం మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్ ఉన్న మంచి అలవాటు 24 వ రోజు ఇఫ్తార్ లో మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్ మరియు టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంద విక్రమ్ ఈరోజు మస్జిద్ ఉమర్ ఫారూఖ్ లో ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులు రంజాన్ నెలలో పాటించే ఉపవాసం నియమాల గురించి మత పెద్దలతో అడిగి తెలుసు కొని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరం అని తెలపడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్, (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సప్లై బియ్యం) రేషన్ బియ్యం పట్టుకున్న జిల్లా అధికారులు,**
**-రేషన్ బియ్యం అక్రంగా తరలిస్తే కఠిన చర్యలు,**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
మంగళవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు,లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు,జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు, రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మత చాందసవాద రాజకీయాలను మానుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**
**-మతం అంటే రాజకీయం కాదు నమ్మకం...విశ్వాసం**
**-బీజేపీ నాయకులు గుర్తెరిగి మాట్లాడాలి**




**వర్ధన్నపేట ప్రతినిధి,25మార్చి,తరంగాలు:**
బీజేపీ మత చాందసవాద రాజకీయాలను మానుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హితువు పలికారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ బతుకమ్మ పట్టుకున్నడు, బోనాల పండుగలో బోనమెత్తిన నాయకుడు మా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అని,అన్ని మతాచారాలను,మత విశ్వాసాలు గౌరవించే నాయకుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే కుటిల బుద్దిని బీజేపీ నాయకులు మానుకోవాలన్నారు.జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అనేది కాంగ్రెస్ పార్టీ నినాదం అని లౌకిక వాదం,బావసారుప్యత కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు.గతంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు గుళ్ళు కడితే బిచ్చగాల్లు అవుతారు,బడులు కడితే విద్యావంతులు అవుతారని మాట్లాడిన మాటలను బీజేపీ నాయకులు వక్రీకరించి రాజకీయ రంగును పులుముతున్నారని,శాసనసభ్యులు నాగరాజు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ ఐడియాలజిలో మాట్లాడడం జరిగిందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు అంబేద్కర్ చెప్పినవే నేడు ఈ దేశములో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు స్వేచ్ఛగా జీవిస్తూ ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు,పొలిటీషియన్లు అయ్యారు అవుతున్నారంటే అది అంబేద్కర్ చలవే అని గుర్తు చేశారు.బీజేపీ నేతల్లా నిత్యం మతం, భజనలు చేసుకుంటూ పోతే మా వర్గాలకు ఈ దేశంలో జీవించే స్థానమే లేదని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ను జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో న్యాయ శాఖ మంత్రి ని చేసి గౌరవించిందని తెలిపారు.బీజేపీ గుళ్ళు,గోపురాలు, భజనలు,కీర్తనలు నమ్ముకుంటు, చేసుకుంటూ పోతే ఎస్సీ,ఎస్టీ లు వంద సంవత్సరాల క్రితం ఎలా ఉన్నామో,నేటి వరకు అలానే ఉండే వాళ్ళమని అన్నారు.నేడు ఈ దేశంలో బీజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయం చేయకుండా,లౌకిక ప్రజాస్వామ్యలోకి రండి 135 సంవత్సరాల నుండి మొదులుకొని నేటి వరకు ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ,నిమ్న,అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తూ వస్తుంది.నేడు కూడా కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై బిమ్,జై సంవిధాన్ నినాదంతో బ్రహ్మండంగా ముందుకు వెళుతున్నామని,భవిష్యత్ ఎన్నికలలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో తెలుస్తోందని గురవింద గింజ లాగా మాటలు మాట్లాడి మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.

# భారీ డిమాండ్ పలికిన పిండిప్రోలు వారపు సంత.



**-వేలం పాటలో పాల్గొన్న 90 మంది పోటీ దారులు -అప్పల సుదర్శన్ 30 లక్షల 30 వేలకు వారపు సంత కైవసం...**
**-ఎంపీడీవో సిలార్ సాహెబ్ పంచాయతీ కార్యదర్శి టి. రాము పర్యవేక్షణలో భారీగా పెరిగిన సంత డిమాండ్**



**పాలేరు ఆర్సీ.25 మార్చి(తరంగాలు)**
ఖమ్మం జిల్లాతో చుట్టుప్రక్కల జిల్లాల కు ఎంతో ప్రసిద్ధి గాంచిన తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ వారపు సంత కు భారీ డిమాండ్ పెరుగింది. సుమారు 30 సంవత్సరాల క్రితం పిండిప్రోలు గ్రామంలో సర్పంచ్ గా ఉన్న రాయల నాగేశ్వరావు గ్రామ పెద్దల అంగీకారంతో వారపు సంత ప్రతి శనివారం నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రారంభించారు. అప్పటినుండి పిండిప్రోలు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు శనివారం సంతలో కూరగాయలు నిత్యవసర సరుకులు కొనటం మొదలుకొని మేకల గొర్ల క్రయవిక్రయాలు క్రమక్రమంగా పెరుగుకుంటూ వచ్చాయి. 2023.24 సంవత్సరం గాను 21 లక్షలు రూపాయల సంత వేలం పలకగా 2024 డిసెంబర్ నెలలో సర్పంచి పదవి కాలం ముగియటంతో స్పెషల్ అధికారుల పాలనలో అప్పటి ఎంపీఓ రాజేశ్వరి పంచాయతీ కార్యదర్శి బాలాజీ సంత నిర్వాహకులతో కుమ్మక్కై సంత వేలాన్ని అమాంతం తగ్గించారు. 2024.25 సంవత్సరం గాను 14 లక్షలకు సంత వేలం పలకగా 2025.26 సంవత్సరం గాను మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్ పంచాయతీ కార్యదర్శి టి.రాము పర్యవేక్షణలో ముందస్తుగా సంత నిర్వాహకులకు సమాచారం ఇచ్చి ఎక్కువమంది వేలంపాటలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి సొంత వేలాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. సుమారు 90 మంది ఒక్కొక్కరు 50 వేలు చొప్పున డిపాజిట్ గట్టి వేలంపాటలో పాల్గొనగా వరంగల్ జిల్లా నర్సంపేట నగరానికి చెందిన అప్పాల సుదర్శన్ 30 లక్షల 30 వేల రూపాయలకు సంత వేలం కైవాసం చేసుకున్నాడు. ఏపీడి నూరుద్దీన్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి రాము, తిరుమలాయపాలెం పంచాయతీ కార్యదర్శి సుజాత, బచ్చోడు పంచాయతీ కార్యదర్శి నిఖిల్, పర్యవేక్షణలో పిండిప్రోలు గ్రామ ప్రజల సమక్షంలో వారపు సంత బహిరంగ వేలం ప్రశాంతంగా నిర్వహించారు. సుమారు 30 సంవత్సరాల కాలంలో ఇంత భారీ మొత్తంలో పిండిప్రోలు సంత డిమాండ్ పలకడం గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సంతలో చిరు వ్యాపారులకు ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలు కల్పించాలని అధికారులను ప్రజలు కోరారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి

**పాల్గొన్న అల్వాల కార్తీక్,సౌరం రాహుల్ వర్ధన్**

**తరంగాలు ప్రతినిధి**





జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ వర్ధన్ అనంతరం ఈ సందర్భంగా అల్వాల కార్తీక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తా అని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువకులకు అన్యాయం చేశాడంటూ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారంగా ముట్టడి ప్రోగ్రాం లో పాల్గొన్నారు.యువజన కాంగ్రెస్ తరపున నరేంద్ర మోడీ కి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేయడం జరిగింది వెంటనే ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేసి యువత యువకులకు ఉన్నతమైన భవిష్యత్తును కల్పించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# జువినైల్ వెల్ఫేర్ కరక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో మెడికల్ క్యాంపు

**యు.ఎఫ్. డబ్ల్యూ.సి. ఎం.జి.ఎం. హాస్పిటల్ డాక్టర్.ఎం.యశస్విని**



**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ యూనిట్) వారి ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో మెడికల్ క్యాంపు నిర్వహించి,మందులు పంపిణీ చేసిన డాక్టర్.ఎం.యశస్విని.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ఎం.యశస్విని విద్యార్థులందరికి మెడికల్ చెకప్ చేశారు.డాక్టర్ యశస్విని మాట్లాడుతూ... .వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలి,వేడి ఆహారం తీసుకోవాలని ముఖ్యంగా గుడ్లు,పాలు,బ్రెడ్ మొదలైనవి తీసుకుంటే ఆరోగ్యం ఉంటుందని స్టూడెంట్స్ కు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్డెంట్ శ్రీదేవి,ఎం.జి.ఎం. (పీ.పీ యూనిట్) హెచ్.వీ.నర్మద,రామ రాజేష్ ఖన్నా, ఆశా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు...

# రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి







**-శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య**
**-రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను సురాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జిల్లా కలెక్టర్ కుడా ఛైర్మెన్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**
**-మూడు రోజులపాటు కొనసాగనున్న మేళా**







**వరంగల్ ప్రతినిధి,25మార్చి,తరంగాలు:** రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా నగర 43 వ డివిజన్ రంగశాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని,ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం కు దక్కుతుందని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రైతులు,మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళాలో అందిస్తారని,దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని,నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని తెలిపారు.

**-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ల సహకారంతో రాష్ట్ర స్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల వల్లగ మోసపోతున్నారని,ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పది మందితో సుమారు రాష్ట్ర వ్యాప్తం గా 10 వేల గ్రూపులను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని,రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పంటలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలని రాష్ట్రంలో దేశంలో ఆయిల్ పామ్ పంట సాగు తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుందని ఆయిల్ సాగును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.375 కోట్లను కేటాయించిందని,ఈ పంట సాగు చేయడానికి నీటి వినియోగం ఎక్కువ అనే అపోహను రైతులు వీడనాడాలని అన్నారు. వరి పంటకు వాడే నీటిలో మూడవ వంతు నీటి ద్వారా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చునని తెలిపారు.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**
రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్? పీ ఓ ల పాత్ర కీలకమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మేళాలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్, అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు .చిన్న, సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తులను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు.జిల్లా యంత్రాంగం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసి,జిల్లాలో పెద్దఎత్తున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటును ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. దళారీ వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎఫ్ పి ఓ వల్ల రైతులు సమష్టి బలం ఇన్పుట్స్ ఉత్పాదకములు పొందవచ్చని అన్నారు.సాంకేతిక శిక్షణ,రైతుల ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్,ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. రైతులు (ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని అన్నారు.మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 40 ఎఫ్ పి ఓ లు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారని,దాదాపుగా 1000 మంది రైతులు ఈ మేళాను సందర్శించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

**-కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ**
జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ,వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు,అందం, ఆరోగ్య సంరక్షణ తదితర సహజ సిద్ధమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు,రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి,ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి,ఆదాయమును పెంపొందించుటకు కొత్త ఎఫ్ పి ఓ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్ పి ఓల నిర్వహణ,ఉత్పత్తి ప్రాసెసింగ్,విలువ, మార్కెట్ లింకేజీలు,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని అన్నారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు,యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు,ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్సింగ్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి,రెడ్ పి సి ఓ రామ్ రెడ్డి,జిల్లా ఉద్యానవనాల ఆధికారి సంగీతలక్ష్మి,మార్కెటింగ్ అధికారి సురేఖ,స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్,33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25** గత మూడు నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతాంగ ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మహబూబాబాద్ లోని మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అకాల వర్షాలు గాలి దుమ్ము రాళ్ల వర్షం పెద్ద ఎత్తున వచ్చి పంటలు దెబ్బతిన్నాయని అలా నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000 పరిహారం అందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిర్చి, పత్తి ఇతర ఉద్యానవన పంటలు మామిడి,కూరగాయలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పంట చేతికడే సమయంలో ప్రకృతి విలయతాండంతో పంటలు దెబ్బ తిని రైతులు బోరున ఏడుస్తున్నారని వారికి మనోధైర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఆయన అన్నారు. పంట ఇన్సూరెన్స్,ఫసల్ బీమా యోజన అలాంటి ఇన్సూరెన్స్ దెబ్బతిన్న పంటల రైతాంగానికి అందించాలని ఆయన కోరారు. లేదంటే బాధితుల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేశారు. తెలంగాణ లో ప్రైవేటు, ఎరువులు విత్తన కంపెనీలు గ్రామాలలో రైతుల వద్ద చేరి రకరకాల అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలు జిల్లాలలో నకిలీ విత్తనాలను పురుగుమందులను వ్యవసాయ పోలీస్ అధికారులు కేసులు చేసిన ఉదంతాలు కొన్ని మాత్రమే వెలుగులోకి వచ్చాయని ఇంకా దొంగ చాటుగా గుట్టుగా జరుగుతున్న దొంగ విత్తన పురుగుమందుల కంపెనీల యజమానులపై క్రిమినల్ కేసులో పెట్టి రైతాంగం నష్టపోకుండా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు. కరెంటు కోతలు సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ఆయన కోరారు.ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ములుకూరి జగ్గన్న,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూనం ప్రభాకర్, పైండ్ల యాకయ్య పల్లెల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్న మాజీ ఎంపీ కవిత





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో వంగపల్లి సావిత్రమ్మ (సకినాల సావిత్రమ్మ) నిర్వహించిన శ్రీమత్ భాగవత సప్తాహక వచనామృత జ్ఞానాయజ్ఞము కార్యక్రమంలో పాల్గొన్న భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్, హరితమ్మ కుటుంబ సభ్యులు.

# గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించనున్న వేసవి శిక్షణా శిబిరాలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 25 తరంగాలు:**
తెలంగాణా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆద్వర్యంలో మే 1 నుండి 31, 2025 వరకు గ్రామీణ ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహించనున్నారని ఈ శిక్షణా శిభిరాలకు 14 సం?ల లోపు బాల, బాలికలు అర్హులని, ఈ యొక్క వేసవి శిక్షణా శిభిరాలు ఉచితంగా నిర్వహించబడునని ఈశిభిరాలు నిర్వహించుటకు గాను జిల్లాలో అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు మరియు పి.డిలు, పి.ఈ.టిలు ఈ నెల 31 లోపు ధరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.వేసవి శిక్షణా శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొనవలెనని, ఉదయం 6 గం? ల నుండి 8 గం? ల వరకు ప్రతి రోజూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారిని ఈ క్రీడలలో పాల్గొనేలా చేయాలని సూచించారు.

# 49 వ డివిజన్లో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ అందజేత...

**టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ మూస్తాక్ నేహల్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ అందజేత...హన్మకొండ 49 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్,సీనియర్ నాయకులు రాజ మల్లా రెడ్డి నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందచేశారు.ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవోదయ కు ఎంపికైన ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి వర్షిత్

**గణపురం,మార్చి 25(తరంగాలు)**
మండల కేంద్రంలోని ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి ఈ .వర్షిత్ నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు హాజరై , వెలువడిన ఫలితాల్లో మామునూరు నవోదయ కు సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన వర్షిత్ కు కరస్పాండెంట్ కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, పబ్బశంకర్ గౌడ్, జగన్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు అభినందించారు.




# ఎయిర్ పోర్ట్,టెక్స్ టైల్ పార్క్,గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనుల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్షా

**వరంగల్ ప్రతినిధి,25మార్చి,తరంగాలు:**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం మామునూరు ఎయిర్ పోర్టు,కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్,గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన పనులకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని కార్యాచరణ ప్రణాళిక పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల,గీసుగొండ, ఖిలావరంగల్ ఇన్నర్ రింగ్ రెండు పనులలో భూమి కోల్పోయిన రైతుల భూములను అవార్డింగ్ పాస్ అయి వారికి డబ్బులు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నామని ఆ పనులు పూర్తి చేసే ప్రక్రియలో వరంగల్ ఆర్డీవో ను ఆదేశించారు.ఎయిర్ పోర్ట్ నిర్మాణం పనులలో ఖిలా వరంగల్ లోని నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాలలో సర్వే పూర్తి అయిందని పనులు పురగతి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో గ్రీన్ కవరేజీ





ఏర్పాటు చేయాలని వారంలోగా 15000 మొక్కలు నాటి వాటికి జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసి సర్వైవ్ అయ్యేలా చూడాలని జిఎం,ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు.ఎంప్లాయిమెంట్ జెనరేట్ చేయుటకు జాబ్ మేళా నిర్వహించి గీసుగొండ,సంగెం వరంగల్లులో 18నుండి 39 సంవత్సరాలలో నిరుద్యోగులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంప్లాయిమెంట్ అధికారిణి ఆదేశించారు.అలాగే కుట్టు శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇప్పించి నాణ్యత ప్రావీణ్యత కలిగిన వారిని ఎంపిక చేయాలని డిఆర్డిఓ పిడీ ని ఆదేశించారు.నేషనల్ హైవే పనులలో నర్సంపేటలోని, గీసుకొండ, సంగెం, చింత నెక్కొండలో ల్యాండ్ ఎక్విజేషన్ పనులకు అవార్డు పాస్ చేసేందుకు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి, సంబంధిత తహసీల్దార్లు, నాగేశ్వరరావు, ఇక్బాల్,రాజ్ కుమార్,రియజుద్దీన్, వెంకట్ స్వామి,ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ,నేషనల్ హైవే అధికారి, ఇండస్ట్రీ అధికారి రమేష్,తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ముట్టడి విజయవంతం




**నిరసనలో పాల్గొన్న వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**

**న్యూ ఢిల్లీ,25మార్చి,తరంగాలు:**
ఉద్యోగాలు ఇవ్వండి,యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు పిలుపు మేరకు మంగళవారం జరిగిన పార్లమెంట్ ముట్టడికి వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్ల వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు.ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి అశ్విన్ రాథోడ్,వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్ రాజు,వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,బర్ల సతీష్, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురం పి.హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు

**ఖానాపురం,25మార్చి, తరంగాలు:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్,పిసిపిఎన్డిటి స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది సమయపాలన, హాజరు పట్టికను పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించు సేవల గురించి వివరించడం,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మంను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సమయపాలన పాటించాలని సూచించారు.ఎవరైనా విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం నర్సంపేటలో మమత నర్సింగ్ హోమ్,మల్లికా నర్సింగ్ హోమ్,కరుణ శ్రీ హాస్పిటల్ లో ఉన్నటువంటి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పర్యటించి ఎవరైనా గర్భస్త లింగ నిర్ధారణ చేసినట్లయితే వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ప్రైవేటు క్లినికులు,ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నిర్వహించవలసిన రికార్డ్స్ లను సక్రమంగా నిర్వహించనట్లయితే వారి పైన తగిన చర్యలు,ఫైన్స్ వేయబడునని తెలిపారు.ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలకు ముందుకు రాకుండా ఆడ శిశువులను రక్షించాలని కోరుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ



కేంద్రాలలో పరీక్షలు చేసే గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు వారికి,వారి కుటుంబ సభ్యులకు తగిన అవగాహన కల్పించి లింగ నిర్ధారణకు దూరంగా ఉంచాలని కోరారు.ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో అవసరమైతే తప్ప అనవసరమైన శస్త్ర చికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవంలు చేయాలని కోరారు.అనవసరంగా శస్ర చికిత్సలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వం నెలకొల్పిన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా



నిలదుక్కుకోవాలని సూచించారు.ఎండాకాలంలో నీళ్ల విరోచనాలు,బంక విరోచనాలు,చర్మవ్యాధులు వడ దెబ్బ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ అరుణ్,మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,నాగరాజు,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం








**-మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు**

**-దావత్ -ఏ -ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ ప్రతినిధి,25మార్చి,తరంగాలు:** మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం,న్యాయం,ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల పరిధిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ -ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి,హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు.గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏవైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు.30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు.అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు,హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి,జక్కుల రజిత,జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే,సయ్యద్ ఇంతియాజ్,హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్,సయ్యద్ జలీల్,మొహమ్మద్ అఫ్జల్,సయ్యద్ సలీం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,డివిజన్ గ్రామ నాయకులు,కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో భక్తులపై దాడులకు పాల్పడుతున్న మహిళపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన రాస్తారోకో చేపట్టిన అర్చకులు,ఆలయ సిబ్బంది**





**ఐనవోలు,25మార్చి,తరంగాలు:** శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు అర్చక,సిబ్బందిపై భక్తులపై నానా బూతులు తిడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ అర్చక,సిబ్బంది విధులకు ఆటంకాలు కలిగిస్తూ,దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ,భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న కొబ్బరి ముక్కలు సేకరించుకొను టెండర్ దారు ఐనవోలు మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన లావణ్య భర్త యాదగిరి పై ఐనవోలు పోలీసులు తగు చర్యలు తీసుకొనుటకు దేవాలయ అర్చకులు, సిబ్బంది,పిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా రాస్తారోకో చేపట్టారు.దేవాలయంలో భక్తులపై దాడులు చేస్తున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆమెను రిమాండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. దేవాలయ ఆవరణలో దుకాణదారులపై నానా బూతులు తిడుతూ గొడవలు పడుతున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేవాలయ ఆవరణంలోని కొబ్బరి ముక్కలు సేకరించుకునే హక్కు లైసెన్స్ వెంటనే రద్దు పరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఆర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తుల మేళా ప్రారంభోత్సవంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా



**వరంగల్ ప్రతినిధి,25మార్చి,తరంగాలు:** భారత ప్రభుత్వ వ్యవసాయ,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఎస్ఎఫ్ఏసి సహకారంతో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారు సంఘాల నేతృత్వంలో వరంగల్ రంగశాయిపేట నక్కలపల్లి రహదారిలోని జి.ఎం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం నుండి 27వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తుల మేళ,ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి,వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,కలెక్టర్ సత్య శారద దేవి లు కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా, సీఈఓ అలుగునూరి వెంకటయ్య పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ,వంటగది అవసరాలు,ఆరోగ్యకర అల్పాహారాలు,అందం, ఆరోగ్య సంరక్షణ ఇలా మరెన్నో సహజ సిద్దమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు,రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి,ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి మరియు ఆదాయంను పెంపొందించుటకు కొత్త ఎఫ్.పి.ఓ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్.పి.ఓ ల నిర్వహణ,ఉత్పత్తి ప్రాసెసింగ్,విలువ, మార్కెట్ లింకేజీలు,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఇలా మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని పైన తెలిపిన 25 నుండి 27 వ తేదీలలో 42 స్టాల్స్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వం



**పర్వతగిరి,25మార్చి,తరంగాలు:** ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని,రాజీవ్ యువ వికాస్ ద్వారా చదువుకున్న యువతీ,యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలు పేద వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.రైతులకు,రైతు కూలీలకు,మహిళలకు, ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందే విధంగా తమ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్,యూత్ నాయకులు కొమ్ము రమేష్,సంతోష్ కుమార్,ఎస్టీ సెల్ నాయకులు లచ్చు నాయక్,కిషన్ నాయక్,సాయి కృష్ణ,మంద రవి,బొట్ల కనకరాజు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత, డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు







**చెన్నారావుపేట,మార్చి 25, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో యువనేత, డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, జనహృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తనయుడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.యువ నాయకుడు యంగ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామపంచాయతీ సెంటర్లో కేకు కట్ చేసి టపాకాయలు పేల్చి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు వట్టే. శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు. పెండ్లి. ప్రభాకర్. ఎండి భాష మియ్యా. దొనకొండ కర్ణాకర్. కాసాని కొమురయ్య. సమ్మెట బిక్షపతి. సామ్మల సంపత్. కాసాని బాబు. కటయ్య. ఎల్లయ్య. మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు చెల్లించిన గౌడ కులస్తులు







**చెన్నారావుపేట,మార్చి 25, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ జరిగింది. ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి కి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లతో,డీజే పాటలతో చిన్న పిల్లలు, పెద్దలు కోలాహోలంగా నృత్యాలు చేసుకుంటూ ఎంతో ఘనంగా గ్రామ గౌడ కులస్తులు కట్ట మహేశ్వర స్వామికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు,మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరి గ్రామ మహిళా సంఘాలపై సమాచారం కోరిన

**సమాచార సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాము పటేల్**



**చెన్నారావుపేట, మార్చి 25, (తరంగాలు):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలోని మహిళా సంఘాలలో జరుగుతున్న అక్రమాలను బయటికి తీయడం కోసం, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రజల ను వారి భారీ నుండి కాపాడడం కోసం ఏపీఎంఓ చెన్నారావుపేటను సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సెక్షన్ 6(1) అనుసరించి, సెక్షన్ 4(4 ) సెక్షన్ 2జె ప్రకారం కోరడం జరిగింది.కోరిన అంశాలు,సబ్సిడీ యంత్రాల గురించి, గ్రామంలో మంజూరైన పావలా వడ్డీ రుణాల గురించి, శ్రీనిధి నిధులగురించి , 2020 నుండి గ్రామంలో మంజూరైన నిధుల వివరాలు, గ్రామంలో ఇన్సూరెన్స్ ఎంతమందికి అందించారు.క్లైమైన వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం కోరినట్లు తెలిపారు.

# వాహనదారులు హెల్మెట్ ను ధరించి ప్రాణాలను కాపాడుకోండి.

-సీఐ వెంకటేశ్వర్లు.



**మహేశ్వరం, 25 మార్చి,తరంగాలు:**
టూవీలర్ వాహనదారులు హెల్మెట్ ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా మహేశ్వరంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. యువకులు, ప్రజలు టూ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ఉపయోగించవలెనని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పా టించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన


జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి జిల్లా 25 మార్చి,తరంగాలు:**
వనపర్తి మార్చి-25:లి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ వేదపండితులచే రూపొందించిన విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, ప్రజలను చైతన్య పరిచే ప్రబోధాలు అర్చకుల నుండి రావాలని ఆయన కోరారు. అర్చకులు వల్లించే మంత్రాల యొక్క విశిష్టత, అర్థం తెలియజేసి భక్తులను సన్మార్గం వైపు మల్లించాలని ఆయన అన్నారు. ఈ తెలుగు ఉగాది నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో మంచి మార్పు తీసుకు రావాలని , అందరికి శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వేదపండితులు ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లాఅధ్యక్షుడు నారాయణదాసు గోవర్ధనాచారి, గౌరవాధ్యక్షులు లవకుమారాచారి, హిమవంతాచారి, నరసింహాచారి, బ్రహ్మాచారి, బైరోజు చంద్ర శేఖర్, విరాట్ ఆచారి, శ్రీహరి ఆచారి, విక్రమ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్, మిషన్ పరివర్తన యువతేజం.

డి.ఎస్పి రాజశేఖర్ రాజు



**మాడుగులపల్లి/25 మార్చి,తరంగాలు:**
నిన్న రాత్రి నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రాజశేఖర్ రాజు మరియు మిర్యాలగూడ రూరల్ సీఐ శ్రీ పి ఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో మాడుగులపల్లి పోలీస్ వారు మాడుగులపల్లి గ్రామంలోని చెరువుపల్లి రోడ్డులో రోడ్డు ప్రమాదాల నిర్మూలన లో భాగంగా నల్లగొండ జిల్లా కళాజాత బృందం వారిచే ఆర్.ఆర్.ఆర్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గంజాయి వల్ల యువతకు జరిగే నష్టాల గురించి ఎస్పీ తల పెట్టిన మిషన్ పరివర్తన్ & మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగినది. సైబర్ గంజాయి వల్ల యువత ఎంతో చెడిపోతున్నారని అలాంటి వాటిపై తల్లిదండ్రులు పిల్లలు చేస్తున్నటువంటి ప్రవర్తన పై శ్రద్ధ పెట్టాలని తమ పిల్లలు బయటకెళ్ళినప్పుడు ఏ విధంగా ఉంటున్నారు సెల్ ఫోన్ లో ఏం చేస్తున్నారు అనే వాటిపై శ్రద్ధ పెట్టాలని వారన్నారు. సైబర్ నేరాల వల్ల యువత మోసపోయి ఎంతో మంది ఆత్మబలిదానం చేసుకుంటున్నారని అలాంటివి జరగకుండా తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందని వారు అన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు






వర్ధన్నపేట ఎస్ఐ భూక్యా చందర్
ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టిన పోలీసులు

**వర్ధన్నపేట ప్రతినిధి,25మార్చి,తరంగాలు:**
వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఎస్.హెచ్.ఓ భూక్యా చందర్ హెచ్చరించారు.మంగళవారం సాయంత్రం వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్ఐ చందర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్,జనగామ డీసీపీ,వర్ధన్నపేట ఏసిపి ల ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను తనిఖీ చేసినట్లుగా స్పష్టం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న




నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలను అతిక్రమిస్తున్న వవాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడం,మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఓవర్




లోడుతో లారీలు వెళ్లడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు హైవేపై ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఎస్ఐ మెరుగు రాజు,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి





-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల
పురోగతిని పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి,25 మార్చి,తరంగాలు:**
సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరంలోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో 16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి స్థాయిలో పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మ్యాప్ ప్రకారం పరిశీలించారు.సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోగా,భవన స్ట్రక్చర్,బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని,ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి



విజయలక్ష్మి,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్,డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్,ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్,ఏజెన్సీ ప్రతినిధి,తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
-దావత్-ఏ-ఇఫ్తార్ విందులో పాల్గొని ఎమ్మెల్యే

**వరంగల్,25 మార్చి,తరంగాలు:**
మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్పర్తి మండల పరిధిలోని కె ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ – ఏ – ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ**

మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం



కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేకర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత తో పాటు జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.